## యువతను సాంకేతికరంగం వైపు నడిపించాలి

**టీ మీడియా, జులై 27, వనపర్తి బ్యూరో :**



యువతను సాంకేతిక రంగం వైపు నడిపించాలని జిల్లా పరిశ్రమల కమిటీ ఉపాధ్యక్షుడు, ఉమ్మడి జిల్లా కార్మిక శాఖ అదనపు కమిషనరు చంద్ర శేఖర్ గౌడ్ పేర్కొన్నారు. వనపర్తి ఐటీఐలో నూతనంగా ఏర్పాటు చేసిన అడ్వాన్స్ టెక్నాలజీ కేంద్రాన్ని పరిశీలించి మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం పరిశ్రమలకు అనుగుణంగా యువతను మార్చడానికి టీ గేట్‌వే పథకాన్ని అమలు చేస్తోందని చెప్పారు. పరిశ్రమలను అభివృద్ధి చేయడానికి కొత్తగా టీ గేట్ వే జిల్లా కమిటీని నియమించారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షుడు చంద్ర శేఖర్ గౌడ్, ఉమ్మడి జిల్లా కార్మిక శాఖ అదనపు కమిషనరు, కన్వీనరు ఐటీఐ ప్రిన్సిపాల్ కె రమేష్ బాబు, కమిటీ సభ్యులు ఎండి. జాని పాషా, కె శివ నవత, వేణు గోపాల్, అసిస్టెంట్ లేబర్ ఆఫీసర్ వనపర్తి పాల్గొన్నారు అని వనపర్తి జిల్లా సహాయ కార్మిక అధికారి వేణుగోపాల్ తెలిపారు.

## 28న సీపీఎం మధిర డివిజన్ జనరల్ బాడీ

**టీ మీడియా, జులై 27, ముదిగొండ :**




మండల కేంద్రమైన ముదిగొండలోని నవతేజ ఫంక్షన్ హాల్ నందు మధ్యాహ్నం 12 గంటలకు ముదిగొండ మండల సీపీఎం పార్టీ అధ్వర్యంలో రేపు 28న మధిర డివిజన్ స్థాయి జనరల్ బాడీ సమావేశం నిర్వహించనున్నట్లు సీపీఎం మండల కార్యదర్శి బట్టు పురుషోత్తం ఒక ప్రకటనలో తెలిపారు. మధిర నియోజకవర్గంలోని ఐదు మండలాలు మధిర, ముదిగొండ, ఎర్రుపాలెం, చింతకాని, బోనకల్ మండలల నుండి 300 మంది ప్రతినిధులు పాల్గొంటున్నారని కార్యదర్శి బట్టు పురుషోత్తం తెలిపారు. ఇట్టి కార్యక్రమానికి ముఖ్య అతిధిగా సిపిఎం పార్టీ కేంద్ర కమిటీ సభ్యులు ఖమ్మం మాజీ ఎంపీ తమ్మినేని వీరభద్రం, పార్టీ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు పోతినేని సుదర్శన్ రావు, జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు, మాజీ జిల్లా కార్యదర్శి పొన్నం వెంకటేశ్వరరావు, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యురాలు బండి పద్మ, మధిర డివిజన్ కార్యదర్శి మాడుపల్లి గోపాలరావు పాల్గొంటారని, ఈ జనరల్ బాడీ సమావేశానికి ఎంపికైన ప్రతినిధులు సకాలంలో హాజరు కావాలని కోరారు.

## పైలం.. జారితే తప్పదు ప్రాణపాయం

**టి మీడియా, జూలై 27,గోదావరిఖని:**



లక్ష్మీనగర్ కు వస్తున్నారా..? జర పైలం.. అదుపు తప్పి జారి పడితే తప్పదు ప్రాణపాయం.. రెండు రోజుల వర్షానికి నగరంలోని ప్రధాన వ్యాపార కేంద్రమైన లక్ష్మీనగర్ లో రోడ్ల దుస్థితి అధ్వాన్నంగా తయారైంది. మొత్తం బురదమయంగా మారింది. వాహన చోదకులే కాదు%ూ% కాలి నడకన వచ్చేవారు సైతం ప్రాణాలను అరచేతిలో పెట్టుకొని వెళ్లాల్సిన దుస్థితి నెలకొంది .ప్రధాన వ్యాపార కేంద్రం కావడం, ప్రైవేటు ఆస్పత్రులు ఉన్న ప్రాంతం కావడంతో నిత్యం వాహనాల రద్దీ ఎక్కువగా ఉంటుంది. రెండు రోజుల ముసురు వానకు ఓల్డ్ అశోక్ ఏరియా రోడ్లు గుంతలుగా నాట్లు వేసేందుకు అనువుగా మారాయి. దీనితో పలువురు పట్టు జారి ప్రమాదాలకు గురవుతున్నాడు. నగర నడిబొడ్డు రోడ్ల దుస్థితి చూసి ముక్కున వేలేసుకుంటున్నారు.. ఆటోలు, కార్లు తప్పితే ద్విచక్ర వాహన దారులు, బాటసారులు అటు వైపుగా వెళ్లాలంటేనే భయపడుతున్నారు.చాలా మంది అదుపు తప్పి కింద పడి. గాయాల పాలవుతున్నారు. రోడ్ల దుస్థితి మూలంగా వ్యాపారాలు కూడా దెబ్బతిన్నాయని వ్యాపారులు వాపోతున్నారు. రామగుండం నగర పాలక సంస్థ అధికారులు స్పందించి త్వరితగతిన మరమ్మతు పనులు చేపట్టాలని స్థానికులు కోరుతున్నారు.

## వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలి

- డివైడిఎంహెచ్ఓ డాక్టర్ చందు నాయక్

**టీ మీడియా, జులై 27, ముదిగొండ :**



ఆదివారం డాక్టర్ చందు నాయక్ ప్రాథమిక ఆరోగ్యకేంద్రాన్ని ఆకస్మిక తనిఖీ పీహెచ్ సి నందు జరుగుతున్న సేవలు, వాక్సిన్, ల్యాబ్, ఫార్మసీ నందు రికార్డ్స్ ని తనిఖీ చేశారు రాబోయే సీజనల్ వ్యాధులు గురించి వైద్య సిబ్బంది కి సమావేశం నిర్వహించారు.అందరూ హెడ్ క్వార్టర్స్ లలో ఉంటూ సమయపాలన పాటించాలన్నారు ఈ క్రింది అంశాలను అందరూ ఫాలో అవ్వాలని ఆదేశించనైనది. ప్రతి రోజూ గృహ సందర్శన చేయాలని, గుర్తించిన ప్రతీ జ్వరం కేసులకు డెంగ్యూ కిట్ పరీక్ష నిర్వహించాలని, పాజిటివ్ వస్తే వెంటనే పి హెచ్ సి కి పంపాలని ప్రతీ జ్వరం కేసులను పూర్తిగా తగ్గే వరకు 3నుండి 4రోజుల వరకూ ఫాలో అప్స్ చేయాలని ప్రతీ జ్వరం కేసుకి ఆశా లెవెల్ లోనే డెంగ్యూ ,పరీక్షలు నిర్వహించాలని ఆదేశించారు.ప్రతీ రోజు డ్రైడే యాక్టివిటీస్ చేయాలని, పంచాయతీ వారితో సమన్వయం చేసుకోవాలని..ఏదైనా గ్రామంలో 4,5 జ్వరం కేసులు నమోదు అయితే అక్కడ వైద్య శిబిరం నిర్వహించాలని సూపర్వైజర్స్ క్షేత్ర స్థాయిలో ప్రతీ రోజూ యాక్టివిటీస్ క్లోజ్ మానిటరింగ్ చేయాలని,ప్రజలకు పరిసరాల పరిశుభ్రత, వ్యక్తిగత పరిశుభ్రత, కాచి చల్లార్చిన నీరు త్రాగాలని ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో డా వైద్యాధికారి అరుణాదేవి సీహెచ్ఓ మధుసూదనరావు ల్యాబ్ టెక్నీషియన్ రెడ్డెబోయిన రామారావు సూపర్వైజర్ లత,స్టాఫ్ నర్స్ నాగరాజకుమారి, ఫార్మసిస్ట్ సత్యవతి వెంకటరెడ్డి హెచ్ఈఓ తదితరులు పాల్గొన్నారు.



## సర్వేయర్ల పరీక్ష కేంద్రాన్ని తనిఖీ చేసిన కలెక్టర్

**టీ మీడియా, జులై 27, వనపర్తి బ్యూరో :**

వనపర్తి జిల్లాలో గ్రామ పాలనాధికారి, లైసెన్సుడు సర్వేయర్ల ఎంపిక కోసం రాత పరీక్ష ప్రశాంత వాతావరణంలో మొదలైనట్లు జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి అన్నారు. ఆదివారం వనపర్తిజిల్లా కేంద్రంలోని ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాలలో పరీక్ష కోసం ఏర్పాటు చేశారు. ఈ క్రమంలో పరీక్ష కేంద్రాన్ని అదనపు కలెక్టర్ రెవెన్యూ జిఓ వెంకటేశ్వర్లు తో కలిసి జిల్లా కలెక్టర్ తనిఖీ చేశారు. పరీక్ష జరుగుతున్న తీరును పరిశీలించి, హాజరు వివరాలు తెలుసుకున్నారు.పరీక్ష ఉదయం 10.00 గంటలకు ప్రారంభం కాగా 1.00 గంటల వరకు కొనసాగింది. గంట ముందు నుంచే అభ్యర్థులను కేంద్రంలోకి అనుమతించారు. అలాగే అభ్యర్థులు ఎలాంటి ఎలక్ట్రానిక్ పరికరాలు తీసుకురాకుండా పకడ్బందీగా తనిఖీ చేశారు.కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో గ్రామ పాలనాధికారి, లైసెన్సుడు సర్వేయర్ల పరీక్ష ప్రశాంత వాతావరణంలో నిర్వహిస్తున్నట్లు చెప్పారు. ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా చూడాలని కలెక్టర్ సంబంధిత అధికారులకు సూచించారు. జిపిఓ పరీక్ష కోసం మొత్తం 62 మంది అభ్యర్థులకు గానూ, 55 మంది హాజరయ్యారని, ఏడు మంది గైర్హాజరయ్యారని చెప్పారు. అదేవిధంగా లైసెన్స్ సర్వేయర్ పరీక్ష కోసం 112 మంది అభ్యర్థులకు గానూ 100 మంది హాజరయ్యారని, 12 మంది గైర్హాజరయ్యారని చెప్పారు. అయితే లైసెన్సుడు సర్వేయర్ల కోసం మధ్యాహ్నం 2 నుంచి 5 గంటల వరకు మరో పరీక్ష జరగనుంది. ఆర్డీవో సుబ్రహ్మణ్యం, ఏడి సర్వే బాలకృష్ణ, తహసిల్దార్ రమేష్ రెడ్డి, ఇతర రెవెన్యూ అధికారులు తదితరులు కలెక్టర్ వెంట ఉన్నారు.

## సాగుకు తుమ్మలచెరువు నీరు విడుదల

**టి మీడియా, జూలై 27,పినపాక ప్రతినిధి:**



అశ్వాపురం మండలంలోని సుప్రసిద్ద సాగునీటి వనరైన కాకతీయుల కాలంనాటి తుమ్మలచెరువు నుండి ఆయకట్టు రైతులు ఆదివారం వానాకాలం వరి నాట్లకు సాగునీరు విడుదల చేశారు. చెరువులో 14 అడుగులు నీరు చేరినందున ఖరీఫ్ సీజన్ కొరకు ఆయకట్టు రైతులు తూములు తీసి నీటిని విడుదల చేశారు . తుమ్మల చెరువులో నీరు సరిపడ రానందున ఆయకట్టు రైతులు నీటిని వృధా చేయకుండా,చివరి భూములకు నీరు అందే విధంగా రైతులు సహకరించాలని కోరారు. తుమ్మల చెరువు కింద గల మూడు ప్రధాన కాలువలైన కుందారం, చదలవాడ, ఊరవాయ కాలువల కింద రైతులు కాలువలను శుభ్రం చేసుకొని, నీటిని వృధా చేయకుండా ఆయకట్టు పరిధిలోని భూములన్నిటికి నీరు అందే విధంగా చూడాలని రైతులకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మొండికుంట మాజీ సర్పంచ్ మర్రి మల్లారెడ్డి, ఆయకట్టు రైతులు బద్దం వెంకటరెడ్డి , రణబోతుల రాంరెడ్డి,పులసాని సత్యనారాయణ రెడ్డి, మారాసు సత్యనారాయణ,ముద్దం సైదిరెడ్డి, దండి నాగేశ్వరరావు పాల్గొన్నారు.

# సృష్టి ఫెర్టిలిటీ సెంటర్ వ్యవహారం

- అక్రమ సరోగసీ, పిల్లల అమ్మకపు రాకెట్
- నార్త్ జోన్ డీసీపీ రష్మీ పెరుమాళ్

**టి మీడియా, జూలై 27,హైదరాబాద్ బ్యూరో:**

యూనివర్సల్ సృష్టి ఫెర్టిలిటీ సెంటర్‌లో అక్రమ సరోగసీ, పిల్లల అమ్మకపు రాకెట్‌ను ఛేదించామని నార్త్ జోన్ డీసీపీ రష్మీ పెరుమాళ్ తెలిపారు. ఇందుకు సంబంధించిన వివరాలను మీడియాకు ఇవాళ(ఆదివారం జులై 27) డీసీపీ రష్మీ పెరుమాళ్ వెల్లడించారు. ఒక జంట 2024 ఆగస్టులో సంతాన సాఫల్యం కోసం యూనివర్సల్ సృష్టి ఫెర్టిలిటీ సెంటర్‌ను సంప్రదించారని వెల్లడించారు. డా. నమ్రత వారికి సరోగసీ చేయించుకోవాలని సూచించారని తెలిపారు. ఆ క్లినిక్ ద్వారా సరోగసీ తల్లిని ఏర్పాటు చేస్తామని దంపతులని నమ్మించారని అన్నారు. తొమ్మిది నెలల పాటు ఆ జంట క్లినిక్‌కు డబ్బులు చెల్లించారని గుర్తుచేశారు. 2025 జూన్‌లో సరోగసీ తల్లికి విశాఖపట్నంలో అబ్బాయి పుట్టాడని, డెలివరీ ఛార్జీలు చెల్లించి బిడ్డను తీసుకెళ్లాలని దంపతులకి సమాచారం అందించారని చెప్పుకొచ్చారు. బిడ్డను డా. నమ్రత అప్పగించి, తప్పుడు జనన ధ్రువీకరణ పత్రాన్ని సృష్టించి, తప్పుడు డీఎన్ఏ సృష్టించారని అన్నారు. ఆ తర్వాత భార్యభర్తల వీర్యం, అండంతో బిడ్డ వారికి పుట్టినట్లుగా నమ్మించారని తెలిపారు. సృష్టి ఫెర్టిలిటీ సెంటర్ ఆ జంట నుంచి మొత్తం రూ. 35 లక్షలకు పైగా వసూలు చేసిందని వెల్లడించారు. తర్వాత, ఆ జంట డీఎన్ఏ పరీక్ష చేయించుకోగా, బిడ్డ డీఎన్ఏ వారికి అసలు సరిపోలేదని తేలిందని నార్త్ జోన్ డీసీపీ రష్మీ పెరుమాళ్ పేర్కొన్నారు.ఆ దంపతులు సృష్టి ఫెర్టిలిటీ సెంటర్‌ని సంప్రదించగా, వారికి ఎలాంటి పత్రాలు ఇవ్వకుండా, డాక్టర్ నమ్రత కొడుకు బెదిరించారని... దీంతో వారు పోలీసులను ఆశ్రయించారని నార్త్ జోన్ డీసీపీ రష్మీ పెరుమాళ్ తెలిపారు. డాక్టర్ నమ్రత పెద్దఎత్తున అక్రమ సరోగసీ, సంతాన సాఫల్య ట్రీట్‌మెంట్ నిర్వహిస్తున్నట్లు తమ దర్యాప్తులో తేలిందని వివరించారు. డాక్టర్ నమ్రత విజయవాడ, సికింద్రాబాద్, విశాఖపట్నం, కొండాపూర్‌లలో యూనివర్సల్ సృష్టి ఫెర్టిలిటీ సెంటర్లను నడుపుతోందని చెప్పుకొచ్చారు. డాక్టర్ నమ్రత తన క్లయింట్ల నుంచి రూ.20 నుంచి రూ.30 లక్షలు వసూలు చేసి తప్పుడు రూపంలో మోసం చేస్తోందనీ తమ దర్యాపులో తేలిందని అన్నారు. ఈ నవజాత శిశువులను సరోగసీ ద్వారా జన్మించినట్లుగా క్లయింట్లను నమ్మించి, వారు తమ సొంత పిల్లలని భావించేలా డాక్టర్ నమ్రత చేసిందని నార్త్ జోన్ డీసీపీ రష్మీ పెరుమాళ్ వెల్లడించారు.ఈ కేసులో, అసలు బిడ్డ తల్లిదండ్రులు అసోం నివాసులని, హైదరాబాద్‌లో వారు నివసిస్తున్నారని వెల్లడించారు. విశాఖపట్నంలో డెలివరీకి డాక్టర్ నమ్రత ప్లాన్ చేశారని.. బిడ్డను తీసుకున్న తర్వాత వారికి స్వల్ప మొత్తాన్ని చెల్లించి, వారిని హైదరాబాద్‌కు పంపారని తెలిపారు. పిల్లలను అమ్మినందుకు, అసలు తల్లిదండ్రులను కూడా పట్టుకుని అరెస్టు చేశామని అన్నారు. ప్రస్తుతం సృష్టి ఫెర్టిలిటీ సెంటర్‌ని సీజ్ చేశామని.. లైసెన్స్ లేకుండా ఐ వి ఎఫ్ చికిత్సలు చేస్తున్నట్లు గుర్తించామని తెలిపారు. సృష్టి ఫెర్టిలిటీ సెంటర్‌లో భారీగా పరికరాలు లభ్యమయ్యాయని.... వాటిని



సీజ్ చేశామని చెప్పుకొచ్చారు. గతంలో మహారాణిపేట(విశాఖపట్నం), గోపాలపురం (హైదరాబాద్), కొత్తపేట (గుంటూరు)లలో పదికి పైగా కేసులు సృష్టి ఫెర్టిలిటీ సెంటర్‌పై నమోదయ్యాయని... వైద్య, ఆరోగ్య శాఖ గతంలో ఈ క్లినిక్ రిజిస్ట్రేషన్‌ను రద్దు చేసినప్పటికీ, నిందితురాలు డాక్టర్ నమ్రత మరో సర్టిఫైడ్ డాక్టర్ డా. సూరి పేరును ఉపయోగించి నిర్వహిస్తోందని తెలిపారు. ఈ కేసులో ముఖ్య నిందితులు ఎనిమిది మందిని అరెస్ట్ చేశామని నార్త్ జోన్ డీసీపీ రష్మీ పెరుమాళ్ పేర్కొన్నారు.

### నిందితుల వివరాలు

1, డాక్టర్ అట్లూరి నమ్రత ఏ పచ్చిపాల నమ్రత (64), యూనివర్సల్ సృష్టి ఫెర్టిలిటీ సెంటర్స్ యజమాని2: పచ్చిపాల జయంత్ కృష్ణ (25), నిందితురాలు డాక్టర్ నమ్రత కుమారుడు3: సి. కళ్యాణి అచ్చయ్యమ్మ (40), యూనివర్సల్ సృష్టి ఫెర్టిలిటీ సెంటర్ మేనేజర్4: గొల్లమండల చెన్నరావు (37), ల్యాబ్ టెక్నీషియన్ %ఆ% ఎంబ్రియాలజిస్ట్5: నార్గుల సదానందం (41), అనస్థీషియా స్పెషలిస్ట్, గాంధీ ఆస్పత్రిలో పనిచేసే డాక్టర్6: ధనశ్రీ సంతోషి (38), అసోం నివాసి9: మహమ్మద్ అలీ (38), అసోం నివాసి10: శ్రీమతి నస్రీన్ బేగం (25), మహమ్మద్ అలీ ఆడిక్ భార్య, అసోం నివాసి7, 8 ఇద్దరు నిందితులు పరారీలో ఉన్నారని నార్త్ జోన్ డీసీపీ రష్మీ పెరుమాళ్ వెల్లడించారు.

# పేదల సొంతింటి కలను కాంగ్రెస్ సర్కార్ నెరవేర్చుతుంది

- అమ్మ పౌండేషన్ చైర్మెన్ మల్లు నందిని

**టి మీడియా, జూలై 27, ముదిగొండ**


పేదల సొంతింటి కలను కాంగ్రెస్ సర్కార్ నెరవేర్చుతుందని ఉపముఖ్యమంత్రి సతీమణి, అమ్మ పౌండేషన్ చైర్మెన్ మల్లు నందిని అన్నారు. ముదిగొండ మండలం వెంకటాపురంలో గ్రామంలో అమ్మ పౌండేషన్ చైర్మెన్ మల్లు నందిని ఇందిరమ్మ ఇండ్లకు భూమి పూజా కార్యక్రమం ఆదివారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి వచ్చిన ఆమెకు ముందుగా కాంగ్రెస్ మహిళా నాయకులు ఘన స్వాగతం పలికారు. ఇందిరమ్మ ఇళ్ల పథకంలో లబ్ధిదారులతో కలిసి మల్లు నందిని విక్రమార్క, రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు, డిసిసి అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్ ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా లబ్ధిదారులకు మంజూరు పత్రాలు అందజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు పేదల సోంతింటి కలను కాంగ్రెస్ సర్కార్ నెరవేర్చుతుందన్నారు.. లబ్ధిదారులకు విడతల వారీగా రూ.5లక్షల సాయం అందనుందన్నారు. ఇళ్ల నిర్మాణాలు త్వరితగతిన పూర్తి చేయాలని అన్నారు.



### ఇందిరమ్మ పాలన ప్రజాపాలన

**రాష్ట గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు**

ఇందిరమ్మ పాలన ప్రజా పాలన అని రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు అన్నారు. నూతన రేషన్ కార్డుల పంపిణీలో పాల్గొన్న ఆయన మాట్లాడారు. ప్రజలకు ఇచ్చిన హామీని నెరవేర్చే దిశగా ఇందిరమ్మ ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. రాష్ట్రంలో బడుగు బలహీన వర్గాల ప్రజల కోసం అనేక సంక్షేమ పథకాలు ఈ ప్రభుత్వం తీసుకువస్తుందన్నారు. వేల కోట్ల రూపాయలతో మధిర



నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలో నిలిపిన ఘనత ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్కకు దక్కుతుందన్నారు. మహిళలకు ఉచిత బస్సు, రూ.5వందల గ్యాస్, విద్యుత్ సబ్సిడీ ,పేదలకు ఇందిరమ్మ ఇల్లు, సన్న బియ్యం, రేషన్ కార్డులు, రైతులకు బోనస్, రుణమాఫీ, విద్య, వైద్యం అందిస్తున్న ఏకైక ప్రభుత్వం ఇందిరమ్మ ప్రభుత్వం అన్నారు.

ఈ కార్యక్రమంలో రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు, జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు పువ్వాళ్ల దుర్గాప్రసాద్, జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు దొబ్బల సౌజన్య, మండల అధ్యక్షుడు కొమ్మినేని రమేష్ బాబు, బుల్లెట్ బాబు, మహిళా కాంగ్రెస్ నాయకురాలు గుడిపూడి ఝాన్సీ రాణి, మండల నాయకులు గుడిపూడి బుచ్చి రామయ్య, గ్రామ నాయకులు కందుల బాలచందర్, గంట వెంకట్రావు, గంట కృష్ణ, శ్రీను, పల్లె సురేష్, తదితరులు పాల్గొన్నారు.

## కన్నబిడ్డను బస్టాండ్‌లో వదలేసి..

- ప్రియుడితో వివాహిత జంప్

**టీ మీడియా, జులై 27, నల్గొండ :**



వివాహ బంధానికి రోజురోజుకు బీటలు వారుతున్నాయి. మద పిచ్చితో మాతృత్వానికి మచ్చ తెస్తున్నారు కొందరు. ఇంత ఘాటైన పదం వాడినందుకు క్షమించండి.. కానీ పరిస్థితులు అలానే దిగజారిపోతు న్నాయి. రోజుకో వరస్ట్ వార్త వినాల్సి వస్తుంది. ప్రియుడు తనవెంట రమ్మని చెప్పడంతో కన్నబిడ్డను దిక్కు లేని అనాధగా నల్గొండ బస్టాండ్‌లో వదిలేసి వెళ్ళింది ఓ మానవత్వం లేని తల్లి.. అమ్మ ఎక్కడికి వెళ్ళిందో తెలియక.. బిక్కుబిక్కుమంటూ ఏడుస్తున్న 15 నెలల చిన్నోడిని గమనించిన ఆర్టీసీ సిబ్బంది పోలీసులకు సమాచారమివ్వడంతో.. వారు వచ్చి సీసీ కెమెరాల ఆధారంగా ముందు తల్లి ఆనవాలు గుర్తించారు. ఆమె భర్తను పిలిపించి.. బిడ్డను ఆయనకు అప్పగించారు. ఈ దారుణమైన ఘటన నల్గొండ బస్ స్టాండ్‌లో చోటు చేసుకుంది.నల్లగొండ పాతబస్తీకి చెందిన ఒక యువకుడితో.. హైద్రాబాద్‌కు చెందిన వివాహితకు ఇన్ స్టాగ్రామ్‌లో పరిచయం ఏర్పడింది. ఆమెకు భర్త, 15 నెలల బాబు ఉన్నారు. వారిని వదిలేసి మహిళ ప్రియుడితో వెళ్లిపోవాలనుకుంది. డైరెక్ట్‌గా నల్గొండ ఆర్టీసీ బస్టాండ్‌కు బాబుతో పాటు వచ్చి.. చిన్నోడిని అక్కడే వదిలేసి వదిలేసి ఆ యువకుడితో జంప్ అయింది. బాబు తప్పిపోయాడన్న సమాచారంతో పోలీసులు అక్కడికి వెళ్లారు.. బస్టాండ్‌లోని అన్ని సీసీ కెమెరాల ఫుటేజీని పరిశీలించగా.. బైక్ మీద వెళుతున్న మహిళ వీడియోను చూసి.. ఆ బాలుడు తన తల్లిని గుర్తించాడని పోలీసులు తెలిపారు. ఆ బైక్ నెంబర్ ప్లేట్ ఆధారంగా.. విచారణ చేపట్టిన పోలీసులకు.. బైకు యజమాని నుంచి అతని ఫ్రెండ్ వెహికిల్ తీసుకెళ్లినట్లు తేలిందట. విచారణ చేయగా.. వారి ఇన్ స్టా లవ్ స్టోరీ బయటపడింది. అనంతరం.. మహిళను, ఆమె ఇన్ స్టాగ్రామ్ ప్రేమికుడిని.. ఆమె భర్తను పోలీస్ స్టేషన్‌కు పిలిపించి.. కౌన్సిలింగ్ ఇచ్చి.. భర్తకు అంటే బాలుడు తండ్రికి పిల్లాడిని అప్పగించారు. ఇది ప్రస్తుతం పరిస్థితి.. ఇంకా మున్ముందు ఎలాంటి ఘోరాలు చూడాల్సి వస్తుందో.

## యువతులతో అర్ధనగ్న డ్యాన్సులు

- సడెన్ ఎంట్రీ ఇచ్చిన పోలీసులు

**టీ మీడియా, జులై 27,హైదరాబాద్:**



కొండాపూర్‌లో భారీ రేవ్ పార్టీని పోలీసులు భగ్నం చేశారు. ఓ సర్వీస్ అపార్ట్మెంట్‌లో రేవ్ పార్టీ చేసుకుంటున్న 9మందిని అరెస్టు చేశారు. నిందితుల నుంచి భారీఎత్తున డ్రగ్స్, మద్యం బాటిళ్లు, ఆరు కార్లు స్వాధీనం చేసుకున్నారు పోలీసులు. కాగా, ఈ వ్యవహారంలో మొత్తం 11మందిపై కేసు నమోదు అయ్యింది. విజయవాడకు చెందిన నాయుడు అలియాస్ వాసు, శివం రాయుడు అనే ఇద్దరు మరికొంతమందితో కలిసి ముఠాగా ఏర్పడ్డారు. వీరంతా వీకెండ్ సమయంలో ఆంధ్రప్రదేశ్‌కు చెందిన జల్సారాయుళ్లను హైదరాబాద్ కొండాపూర్‌కి తీసుకువచ్చి సర్వీస్ అపార్ట్మెంట్లలో రేవ్ పార్టీ నిర్వహిస్తుంటారు.ఈ క్రమంలోనే శనివారం నాడు ఏపీకి చెందిన కొంతమంది వ్యక్తులను అలాగే యువతులను తీసుకువచ్చి రేవ్ పార్టీ ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా సదరు అమ్మాయిలతో అసభ్యకర నృత్యాలు చేయిస్తూ మందు, చిందు, డ్రగ్స్ లో మునిగిపోయారు. అయితే రేవ్ పార్టీ విషయమై శనివారం రాత్రి పోలీసులకు సమాచారం అందింది. ఈ మేరకు ఎస్సై సంధ్య బాలరాజు, సిబ్బందితో కలిసి దాడి చేశారు. ఈ దాడిలో మొత్తం 9 మందిని అరెస్టు చేశారు. వారి నుంచి 2.08 కేజీల గంజాయి, 50 గ్రాముల ఓజీ కుష్, 11.57 గ్రాముల మ్యాజిక్ ముష్రుఉమ్, 1.91 గ్రాముల చెరస్ డ్రగ్స్ స్వాధీనం చేసుకున్నారు. అలాగే నాలుగు కార్లు, 11 సెల్ ఫోన్లు సీజ్ చేశారు. కాగా, ప్రధాన నిందితులను ఏపీకి చెందిన వాసు, శివం రాయుడుగా పోలీసులు గుర్తించారు. వీరంతా ముఠాగా ఏర్పడి గుట్టుచప్పుడు కాకుండా ఈ వ్యవహారం సాగుస్తున్నారని ఎస్సై సంధ్య బాలరాజు తెలిపారు.డబ్బులుండి సరదాగా గడపాలని అనుకునే వారిని నిందితులు వారానికి రెండ్రోజులపాటు హైదరాబాద్‌కు తీసుకువచ్చి ఎంజాయ్ చేయించి తీసుకెళ్తుంటారని పేర్కొన్నారు. పక్కా సమాచారం మేరకు వారిని అరెస్టు చేసినట్లు చెప్పారు. అరెస్టయిన వారిలో కింగ్ కెన్ షేర్ రాహుల్ అనే వ్యక్తి డ్రగ్స్ తెప్పించే వాడని వెల్లడించారు. పట్టుపడిన వారిలో ప్రవీణ్ కుమార్, అశోక్ కుమార్, సమ్మెల సాయికృష్ణ, జోసఫ్, తోట కుమారస్వామి, అడపా యశ్వంత్ శ్రీ దత్, నంద, సమతా తేజ ఉన్నట్లు తెలిపారు. వీరితోపాటు మరో ముగ్గురిపైనా కేసు నమోదు చేసినట్లు ఎస్సై సంధ్యా బాలరాజు వెల్లడించారు. నిందితులను పట్టుకున్న అనంతరం శేర్లింగంపల్లి ఎక్సైజ్ పోలీసులకు అప్పగించారు. కాగా, ఘటనపై పూర్తి దర్యాప్తు

## ముదిగొండలో మల్లు నందినమ్మ పర్యటన

- ఇందిరమ్మ ఇండ్లకు శంకుస్థాపన

**టీ మీడియా, జులై 27, ముదిగొండ :**



మండల కేంద్రమైన ముదిగొండతో పాటు మండల పరిధిలోని ఆయా గ్రామాలలో తెలంగాణ రాష్ట్ర డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు సతీమణి, అమ్మ ఫౌండేషన్ చైర్మన్ మల్లు నందినమ్మ ఆదివారం పర్యటించారు. ఈ సందర్భంగా పలు ఇందిరమ్మ ఇండ్లకు, రాష్ట్ర గిడ్డంగులు సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావుతో కలిసి శంకుస్థాపన చేశారు. నందినమ్మతో పాటు జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్, మండల నాయకులు, కార్యకర్తలు, తదితరులు ఉన్నారు.

## పోచమ్మ ,రధమ్మా అమ్మవార్ల బోనాలు

**టీ మీడియా, జూలై 26,మేడ్చల్:**



కుత్బుల్లాపూర్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి స్వగ్రామమైన బాచుపల్లి శ్రీ శ్రీ పోచమ్మ శ్రీ శ్రీ రధమ్మా అమ్మవార్ల బోనాలకు ముఖ్య అతిథులుగా పాల్గొని అనంతరం నిర్వహించిన ఫలహారం బండి కార్యక్రమంలో పాల్గొని అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి ప్రజలు ఎల్లప్పుడు సుఖ: సంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని అమ్మవారిని కోరిన రాష్ట్ర చిప్ విప్ శాసన మండలి సభ్యులు పట్నం మహేందర్ రెడ్డి, డీసీసీ అధ్యక్షులు సింగిరెడ్డి హరివర్ధన్ రెడ్డి, మాజీ టీపీసీసీ ప్రధాన కార్యదర్శి నర్సరెడ్డి భూపతి రెడ్డి, నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ అధ్యక్షులు కొలన్ రాజశేఖర్ రెడ్డి. ఈ కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## బిజెపి రాష్ట్ర అధ్యక్షునిచే జెండా ఆవిష్కరణ

**టీ మీడియా, జులై 27 ,ఆత్మకూరు :**

కార్గిల్ విజయ్ దివాస్ కార్యక్రమం లో భాగంగా ఈరోజు అమర చింత పట్టణానికి బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు యన్ రామ చంద్రా రావు మహా బూబ్ నగర్ పార్లమెంట్ సభ్యులు డికె అరుణమ్మ ను కాగడలతో మరియు బాణా సంచా తో బీజేపీ కార్యకర్తలు ఘన స్వాగతం పలికారు..యన్ రామ చంద్రరావు చే బీజేపీ జెండా ఆవిష్కరణ చేశారు.కార్గిల్ అమర వీరులైన సైనికులకు నివాళులు అర్పించి ప్రస్తుత సైన్యం లో పని చేస్తున్న సైనికుడు నంగి నరసింహా నీ సన్మానించారు.. కొంకణి వాణి పల్లె గ్రామం నుంచి వివిధ పార్టీల నుంచి దాదాపు 30 మంది బీజేపీ లో చేరారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్య వర్గ సభ్యులు కొండయ్య. లక్ష్మీ కాంత్ రెడ్డి.రాష్ట్ర బీజేవై యం అధ్యక్షుడు మహేందర్ .మండల పార్టీ అధ్యక్షులు డాక్టర్ మంగ లావణ్య. బిజె వైయం రాష్ట్ర కార్యదర్శి మంత్రి సుధీర్.రాష్ట్ర బీజేపీ నాయకులు మేర్వ రాజు.మాజీ పట్టణ అధ్యక్షులు క్యామా భాస్కర్.మాజీ ఉపాధ్యక్షులు నరాల నారాయణ.ఓబీసీ మోర్చా మా రాటి అశోక్ .మండల కమిటీ వినోద్.భీమ్ సెన్.మల్ల రెడ్డి. సాంబారు సత్యం.వెంకటేశ్.శ్రీనివాసులు.కృష్ణమూర్తి తదితరులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇండ్లు

# చారిత్రాత్మక పథకం

- సరిపడా యూరియా బాధ్యత ప్రభుత్వానిది
- సమీక్షా సమావేశంలో ఉపముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క



**టీ మీడియా, జులై 27,పాల్వంచ:** ఖమ్మం, భద్రాద్రి కొత్తగూడెం జిల్లాల్లో అమలవుతున్న ప్రభుత్వ పథకాలు, సంక్షేమ కార్యక్రమాలు, అభివృద్ధి పనుల పురోగతిపై పాల్వంచలోని ఐడిఓసి సమావేశ మందిరంలో ఆదివారం సమీక్షా సమావేశం నిర్వహించబడింది. ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, ఉమ్మడి ఖమ్మం జిల్లా ఇన్‌చార్జి మంత్రి వాకాటి శ్రీహరి, రాష్ట్ర వ్యవసాయ, సహకార, మార్కెటింగ్ మరియు చేనేత శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, రెవెన్యూ, గృహనిర్మాణ, సమాచార మరియు పౌర సంబంధాల శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ముఖ్య అతిథులుగా హాజరయ్యారు.సమీక్షలో జిల్లాల్లో వర్షాభావం, వరద ముంపు, సీజనల్ వ్యాధులు, ఎరువుల సరఫరా, ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం, రేషన్ కార్డుల పంపిణీ, వనమహోత్సవ కార్యక్రమం, విద్యా రంగ అభివృద్ధి తదితర అంశాలపై సమగ్రంగా చర్చించబడింది. భద్రాద్రి కొత్తగూడెం కలెక్టర్ జితేష్ వి. పాటిల్, ఖమ్మం కలెక్టర్ అనుదీప్ దుర్శెట్టి పవర్ పాయింట్ ప్రెజెంటేషన్ ద్వారా మంత్రులకు జిల్లాల ప్రస్తుత పరిస్థితులపై వివరాలు ఇచ్చారు.ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క మాట్లాడుతూ.. వర్షాలు, వరదలను ఎదుర్కొనేందుకు యాక్షన్ ప్లాన్ తో అధికారులు సిద్ధంగా ఉండాలన్నారు.

### ఇన్చార్జి మంత్రి వాకాటి శ్రీహరి మాట్లాడుతూ.

ప్రభుత్వ పథకాలను ప్రజలకు చేరేలా అధికారులు, ప్రజాప్రతినిధులు కలసి పని చేయాలని అన్నారు. వర్షాకాలంలో అప్రమత్తంగా ఉండాలని, రైతుల సమస్యలపై ప్రభుత్వం తగిన చర్యలు తీసుకుంటుందని, యూరియా తక్కువ ఉన్నట్టు తప్పుడు ప్రచారాలను ప్రజలు నమ్మవద్దని పేర్కొన్నారు. యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ పాఠశాలలు విద్యాభివృద్ధికి మలుపుతిప్పే కార్యక్రమమని అభివర్ణించారు. ప్రతి ఒక్క ఇంటి ఆవరణంలో ఐదు మొక్కలను నాటే విధంగా చర్యలు చేపట్టాలన్నారు.మంత్రి తుమ్మల నాగేశ్వరరావు మాట్లాడుతూ.రాష్ట్రంలోని ఉమ్మడి ఖమ్మం జిల్లాను అభివృద్ధి మోడల్‌గా తీర్చిదిద్దే లక్ష్యంతో అధికారులు సమన్వయంతో పనిచేయాలని అన్నారు. మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ.. అధికారులు ప్రజా సంక్షేమ ప్రభుత్వ లక్ష్యాన్ని ముందుంచుకొని పనిచేయాలని అన్నారు. వన మహోత్సవంలో భాగంగా నాటిన ప్రతి మొక్క సంరక్షణ చేపట్టాలన్నారు. రెవెన్యూ శాఖలో చట్టవ్యతిరేక కార్యకలాపాలు జరిపే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఆగస్టు 15 నాటికి డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల లబ్ధిదారుల ఎంపిక పూర్తి చేసుకుని పంపిణీ చేయు విధంగా అన్ని చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. ఆగస్టు నెలలో శ్రావణమాసం సందర్భంగా ఇందిరమ్మ ఇండ్ల గృహప్రవేశాలు జరిగేటట్లు తగిన చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. వర్షాకాలం నీరు కలుషితమయ్యే అవకాశం ఉందని, అలా జరగకుండా అన్ని చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. సమావేశంలో ఉమ్మడి జిల్లా ప్రత్యేక అధికారి సురేంద్రమోహన్ ఐఏఎస్, ఎస్పి రోహిత్ రాజు, ఖమ్మం పార్లమెంట్ సభ్యులు రామసహాయం రఘురామ రెడ్డి, మహబూబాబాద్ పార్లమెంట్ సభ్యులు పోరిక బలరాం నాయక్, కొత్తగూడెం శాసనసభ్యులు కూనంనేని సాంబశివరావు, పినపాక శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు, భద్రాచలం శాసనసభ్యులు తెల్లం వెంకట్రావు, ఇల్లందు శాసనసభ్యులు కోరం కనకయ్య, అశ్వరావుపేట శాసనసభ్యులు జారే ఆదినారాయణ, వైరా శాసనసభ్యులు రామదాసు నాయక్, సత్తుపల్లి శాసనసభ్యులు మట్టా రాగమయి, అటవీ శాఖ అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ వీరయ్య, టి జి ఐ డి సి చైర్మన్ మువ్వ విజయ్ బాబు, జిల్లా అధికారులు మరియు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా ప్రభుత్వంలో..

# విద్యకు పెద్ద పీట

- డాక్టర్ జిల్లెల చిన్నారెడ్డి



**టీ మీడియా, జులై 27, వనపర్తి బ్యూరో :** కాంగ్రెస్ ప్రభుత్వం విద్యారంగానికి అధిక ప్రాధాన్యత ఇవ్వడంతో పాటు నియోజకవర్గంలో పెద్దపీట వేయడం జరుగుతుందని ఇలాంటి పరిస్థితుల్లో నాగర్ కర్నూల్ జిల్లా ఉయ్యాలవాడ బిసి వెల్ఫేర్ గురుకుల విద్యా సంస్థలో ఫుడ్ పాయిజన్ కావడం దురదృష్టకరమని రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు డాక్టర్ జిల్లెల చిన్నారెడ్డి అన్నారు .ఆదివారం జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న వారిని పరామర్శించి కళాశాలను సందర్శించి అక్కడ పరిసరాలను సమస్యకు గల కారణాలను అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా మీడియాతో మాట్లాడుతూ సుమారు 68 మంది విద్యార్థులకు అస్వస్థత కావడం జరిగిందని ఇందుకు బాధ్యులైన వారిపై అధికారులు పూర్తిస్థాయిలో విచారణ జరిపి చర్యలు తీసుకోవడంతో పాటు బాధ్యులను సస్పెండ్ చేస్తామని హెచ్చరించారు. సంఘటన విషయం తెలిసిన వెంటనే ఇక్కడ ఉన్నత అధికారులను ఆదేశించడం జరిగిందని విద్యార్థులకు మెరుగైన వైద్య సేవలు అందించాలని సూచించడంతో వైద్యులు, జిల్లా వైద్యాధికారి ఆసుపత్రి సూపరింటెంట్ సమన్వయంతో విద్యార్థులకు మెరుగైన వైద్యం అందించడం వల్ల విద్యార్థులు త్వరగా కోలుకోవడం జరిగిందని వారి సేవలను అభినందిస్తున్నట్లు ఆయన తెలిపారు. సమయం దొరికినప్పుడు గురుకులాలను తనిఖీ చేస్తానని వంట ఏజెన్సీ లపై ప్రత్యేక నిఘాను ముమ్మరం చేయాలని అధికారులను ఆదేశించారు. ప్రజా ప్రభుత్వం ఏర్పడినంక హాస్టల్ విద్యార్థులకు కాస్మోటిక్ చార్జీలను, మెస్ చార్జీలను పెంచి అండగా నిలిచిందని అన్నారు. ప్రతిపక్షాలు విమర్శలు మానుకొని విద్యార్థుల మనోధైర్యాన్ని దెబ్బతీయొద్దని అన్నారు. కార్యక్రమం లో టీపీసీసీ ప్రధాన కార్యదర్శి నందిమల్ల యాదయ్య, వనపర్తి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు రాజేంద్రప్రసాద్ యాదవ్, వనపర్తి మండల్ ఎన్ఎస్యుఐ అధ్యక్షుడు ఎత్తం చరణ్ రాజ్, కాంగ్రెస్ పార్టీ నాయకులు నందిమల్ల సందీప్, పెద్దమందడి మండల్ సోషల్ మీడియా కోఆర్డినేటర్ గట్టు రాజు, ప్రజా ప్రతినిధులు అధికారులు తదితరులు పాల్గొన్నారు.




## జిల్లాస్థాయి

# అథ్లెటిక్స్ సెలక్షన్స్

**టీ మీడియా, జులై 27, వనపర్తి బ్యూరో :**

జిల్లా అథ్లెటిక్స్ అసోసియేషన్అధ్యక్షులు, ప్రధాన కార్యదర్శివాకిటి శ్రీధర్,నందిమల్ల శ్రీకాంత్,తెలంగాణ అథ్లెటిక్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో హనుమకొండ జిల్లాలోని జే. ఎన్ స్టేడియంలో ఆగస్టు నెల 3,4 తేదీలలో జరుగబోయే తెలంగాణ రాష్ట్రస్థాయి జూనియర్, సీనియర్ అథ్లెటిక్స్ ఛాంపియన్షిప్ కొరకై జిల్లాస్థాయి అథ్లెటిక్స్ సెలెక్షన్స్వనపర్తి లోని డాక్టర్ బాలకృష్ణయ్య క్రీడా ప్రాంగణంలో ఈ నెల 29వ తేదీన ( మంగళవారం ) నిర్వహించనున్నామని అందుకు క్రీడాకారులు సిద్ధంగా ఉండాలని, ఉదయం 9 గంటలకు రిపోర్ట్ చేయగలరని తెలిపారు. వయో సంబంధిత వివరాలు అండర్-14 బాల బాలికలు 12.09.2011%ఊ% 11.09.2013 మధ్య జన్మించిన వారు,అండర్-16 బాల బాలికలు 12.09.2009 %ఊ% 11.09.2011 మధ్య జన్మించిన వారు అర్హులు. అండర్-18 బాల బాలికలు 12.09.2007 %ఊ% 11.09.2009,అండర్-20 12.09.2005 %ఊ% 11.09.2007 మధ్య జన్మించిన వారు అర్హులు. ఈనెల 29 వ తేదీన జరగబోయే సెలక్షన్స్ నందు జాతీయ జావలిన్ డే సందర్భంగా నిర్వహించబోయే రాష్ట్ర స్థాయి పోటీలకు జిల్లా స్థాయి సెలక్షన్స్ నిర్వహించబడును అనినందిమల్ల శ్రీకాంత్ అథ్లెటిక్స్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి వనపర్తి జిల్లా సెల్ 8096115222 తెలిపారు.




# పేకాట స్థావరం పై దాడి

- నగదు రూ.25,700 స్వాధీనం
- 12 మంది పై కేసు నమోదు

**టీ మీడియా,జులై27, సింగరేణి (కారేపల్లి) :** కారేపల్లి మండల పరిధిలోని ఉసిరికాయలపల్లి కోట మైసమ్మ ఆలయ పరిసర ప్రాంతంలో పేకాట స్థావరంపై ఆదివారం పోలీసులు దాడి చేశారు. ఈ దాడిలో ఆరు మోటార్ బైకులు 9 సెల్ ఫోన్లు తోపాటు నగదు పట్టుకున్నారు. దీనికి సంబంధించి ఎస్సై బైరు గోపి తెల్పిన వివరాలు ఇలా ఉన్నాయి. కారేపల్లి ఎస్సై ఆధ్వర్యంలో పోలీసులు పెట్రోలింగ్ నిర్వహిస్తుండగా ఉసిరికాయలపల్లి కోటమైసమ్మ ఆలయ పరిసరాల్లో పేకాట అడుతున్నారని సమాచారంతో ఆ స్థావరం పై దాడి చేశారు. ఈ దాడిలో ఇల్లందుకు చెందిన 12 మంది వ్యక్తులు పేకాడుతూ దొరికారు. వారి వద్ద రూ. 25,700 నగదు, 6 మోటార్ సైకిళ్ళు 9 సెల్ ఫోన్ లను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. దీనికి సంబంధించి 12 మందిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై బి.గోపి తెలిపారు.ఈ దాడుల్లో కానిస్టేబుళ్లు భూక్య శంకర్, హరి, ఓంకార్, సైదులు తదితరులు పాల్గొన్నారు.

# నూతన వధువరులను ఆశీర్వదించిన నేతలు



**టీ మీడియా,జులై27, సింగరేణి (కారేపల్లి) :** కారేపల్లిలో బాలాజీ హోటల్ యాజమాని మారబోయిన రామచంద్రయ్య(రాము) కుమారుడు వంశీ%-%పావని ల నిశ్చితార్థ వేడుక ఆదివారం జరిగింది. ఈవేడుకకు కాంగ్రెస్ జిల్లా నాయకులు హాజరై నూతన వధువరులను ఆశీర్వదించారు. ఈకార్యక్రమంలో ఇమ్మడి తిరుపతిరావు, సురేందర్ మనియార్, మేదరి వీరప్రతాఫ్(టోనీ), మల్లెల నాగేశ్వరరావు, మహమ్మద్ యాకూబ్అలీ, తాజుద్దీన్, తొగరు శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# నేడు జాతరలో కొబ్బరి కాయల అమ్మకాని వేలం



**టీ మీడియా,జులై27, సింగరేణి (కారేపల్లి) :** దసరా సందర్భంగా కారేపల్లి మండలం ఉసిరికాయలపల్లి కోటమైసమ్మ తల్లి అలయ ప్రాంగనంలో నిర్వహించే జాతరలో కొబ్బరికాయల అమ్మకానికి వేలం పాటను ఈనెల 28న నిర్వహిస్తున్నట్లు ఆలయ చైర్మన్ డాక్టర్ పర్సా పట్టాభి రామారావు, ఈవో కొండకింది వేణుగోపాలాచార్యులు ఒక ప్రకటనలో తెలిపారు. సెప్టెంబర్ 26 వ తేదీ నుంచి అక్టోబర్ 6వ తేదీ వరకు 11రోజులు పాటు జరిగే జాతరలో కొబ్బరి కాయల అమ్మకాలకు ఈనెల 17వ తేదిన వేలం పాటలు నిర్వహించగా పాటదారులు ముందుకు రాలేదు. దీంతో కొబ్బరికాయల వేలం వాయిదా పడింది. దీనికి సంబంధించి ఈనెల 28వతేదిన వేలం పాట నిర్వహిస్తున్నట్లు వారు పేర్కొన్నారు.

# అథ్లెటిక్స్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శిగా శ్రీకాంత్




**టీ మీడియా, జులై 27, వనపర్తి బ్యూరో :** వనపర్తి జిల్లా అథ్లెటిక్స్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శిగా ఉన్నటువంటి బొలమోని నర్సింహ్మా తన వక్తిగత కారణాలు ఆరోగ్య కారణం వల్ల తన పదవికి రాజీనామా చేయగా, జిల్లా ప్రధాన కార్యదర్శి పదనికై నిర్వ హించిన ఎన్నికంతో నందిమాళ్ళ శ్రీకాంత్ ఏకగ్రీవంగా ఎన్నిక కావడం జరిగిందని ఎన్నికల అబ్బరర్ర్ జిల్లా స్కూల్ గేమ్స్ సెక్రెటరీ సురేందర్ రెడ్డి తెలియజేశారు. ఈ యొక్క ఎన్నికల కార్యక్రమానికి అధ్యక్షుడిగా జిల్లా అథ్లెటిక్స్ అసోసియేషన్ అధ్యక్షులు వాకిటీ శ్రీధర్ వ్యవహరించారు. సీనియర్ అథ్లెట్స్ అయిన పోలీస్ డిపార్ట్ మెంట్ కు చెందిన నారాయణ లక్ష్మణ మూర్తి ప్రతిపాదించగా సీనియర్ ఫిజికల్ డైరెక్టర్లు 3. వెంకటేశ్, మధు బలపరిచారు. మిగతా సభ్యులంతా తమ యొక్క అంగీకారాన్ని తెలియ జేశారు. ఈ యొక్క కారక్రమంలో జిల్లా నలుమూలల నుండి సీనియర్ అథ్లెలక్ట్, అథ్లెటిఖ్ సంఘం బాధ్యులు పాల్గొనడం జరిగింది. కార్యక్రమంలో ఉపాధ్యక్షులు శంకర్ అలీ, షరీఫ్, మోహన్లాల్, మధు, రమేష్, శ్రీనివాసరెడ్డి, ఆంజనేయులు, రాము, మణికంఠ్, రవి సాన్, అన్వర్, తిరుపత్రి, శేఖర్, నారాయణ పాల్గన్నారు.



# దశదిన కర్మకు హాజరై నివాళులర్పించిన ఎడాక్టర్ జిల్లెలఆదిత్య రెడ్డి

**టీ మీడియా, జులై 27, వనపర్తి బ్యూరో :** వనపర్తి జిల్లా పెబ్బేరు మండల కంచిరావుపల్లె గ్రామానికి సుధాకర్ గౌడ్ దశదినకర్మకు చిన్నారెడ్డి హాజరై వారి చిత్రపటానికి పూలు వేసి నివాళులర్పించడం జరిగింది. సుధాకర్ గౌడ్ కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని వ్యక్తపరిచారు. సుధాకర్ గౌడ్ లేని బాధ నుంచి త్వరగా కోలుకొని ధైర్యంగా ఉండాలని కుటుంబ సభ్యులకు మనోధైర్యం చెప్పారు. వారి కుటుంబ సభ్యులకు కొంత డబ్బును ఆర్థిక సహాయం చేస్తూ మీ కుటుంబానికి అన్నివేళలా అండగా ఉంటామని భరోసా ఇచ్చారు.ఈ కార్యక్రమంలో శశిధర్ రెడ్డి, సహదేవుడు, ఎల్ల స్వామి,మెకానిక్ రాములు, సాయి శేఖర్ గౌడ్, కోటేశ్వర్ గౌడ్, శ్యామ్ గౌడ్ గ్రామ పెద్దలు పాల్గొనడం జరిగింది

# విదేశాల్లో పీజీ, పీహెచ్‌డీ కోర్సులు

## - రూ.20 లక్షల ఆర్థిక సాయం అందిస్తున్న ప్రభుత్వం

**టీ మీడియా, జులై 27,-హైదరాబాద్ బ్యూరో :** విదేశాల్లో ఉన్నత చదువులు చాలామంది విద్యార్థుల ఆకాంక్ష. దీనికి ఖర్చు కూడా ఎక్కువగానే ఉంటుంది. ప్రతిభావంతులైన నిరుపేద విద్యార్థుల కలను నిజం చేసేందుకు తెలంగాణ ప్రభుత్వం అంబేద్కర్ ఓవర్సీస్ పథకం కింద స్కాలర్?షిప్?లను అందిస్తోంది. ప్రస్తుతం ఉపకార వేతనాలకు ఎస్సీ(షెడ్యూల్డ్? కాస్ట్) విద్యార్థుల నుంచి ప్రభుత్వం అప్లికేషన్లను ఆహ్వానిస్తోంది.విదేశీ విద్యానిధి కోసం ఆగస్టు 31 వరకు వెబ్‌సైట్‌లో దరఖాస్తు చేసుకునే అవకాశం కల్పించింది. ఉమ్మడి నల్గొండ జిల్లాలో ఈ పథకంలో ఇప్పటి వరకు కేవలం 8 మంది మాత్రమే లబ్ధి పొందినట్లుగా సమాచారం. చాలా మందికి ఈ పథకం గురించి సరైన అవగాహన లేకపోవడమే ఇందుకు కారణమని అధికారులు భావిస్తున్నారు.



### పథకం వివరాలు

విదేశాల్లో పీజీ, పీహెచ్‌డీ కోర్సులకు ఒక్కో విద్యార్థికి అంబేద్కర్ ఓవర్సీస్ పథకం కింద ప్రభుత్వం రూ.20 లక్షల ఆర్థిక సాయం చేస్తుంది. అమెరికా, ఫ్రాన్స్, యూకే, సింగపూర్, కెనడా, జర్మనీ, జపాన్, దక్షిణ కొరియా, ఆస్ట్రేలియా, న్యూజిలాండ్ దేశాల్లోని వి శ్వ వి ద్యా ల య ా ల్లో చదువుకోవాలనుకునే ఎస్సీ సామాజిక వర్గానికి చెందిన విద్యార్థులు అర్హులు.విమాన ఛార్జీలు, ఇతర ఖర్చులకు అదనంగా రూ.50 వేల వరకు అలవెన్స్? కింద ఇస్తున్నారు. కుటుంబ వార్షికాదాయం రూ.5 లక్షల కంటే తక్కువగా ఉంటేనే ఈ పథకానికి అర్హులవుతారు. ఈ పరీక్షల్లో అకడమిక్ మార్కులకు 60 శాతం, జీమ్యాట్, జీఆర్ఈ 20 శాతం, టోఫెల్, ఐఎఫ్ఎల్‌టీఎస్ పరీక్షల్లో వచ్చిన మార్కులకు 20 శాతం వెయిటేజీ ఉంటుంది.

**స్కాలర్?షిప్? పొందాలంటే కావాల్సిన పత్రాలు ఇవే :**

పదో తరగతి, ఇంటర్, డిగ్రీ, బీటెక్ సర్టిఫికెట్?, బోనోఫైడ్‌లు, టీసీలు అవసరం.క్యాస్ట్, ఇన్?కమ్?, రెసిడెన్సీ, ఆధార్‌కార్డులు ముఖ్యంగా ఉంటాయి.పాస్‌పోర్ట్, వీసా, యూనివర్సిటీ పర్మిషన్ పొందిన ప్రవేశపత్రం తప్పనిసరి.జీఆర్ఈ, జీమ్యాట్, టోఫెల్, ఐఎఫ్ఎల్‌టీఎస్ అర్హత, మీకు సంబంధించిన బ్యాంకు ఖాతా వివరాలు అవసరమవుతాయి.తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అందించే ఉపకార, ఆర్థిక సాయానికి గడువులోగా అప్లై చేసుకుని సద్వినియోగం చేసుకోవాలి. సందేహాలకు సమాచారం కోసం ఈ పాస్ వెబ్‌సైట్ లేదా సంబంధిత జిల్లా అభివృద్ధి శాఖ కార్యాలయంలో సంబంధిత అధికారులను సంప్రదించి వివరాలు పొందవచ్చు" -జినుకల శ్యామ్‌సుందర్, షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి అధికారి, భువనగిరివిద్యార్థుల కుటుంబ వార్షికాదాయం రూ.5లక్షలకు మించకూడదు. అమెరికా, సింగపూర్, జపాన్, కెనడా, జర్మనీ, ఫ్రాన్స్, యూకే, దక్షిణ కొరియా, ఆస్ట్రేలియా, న్యూజిలాండ్‌లలో ఉన్నత విద్యను అభ్యసించడానికి అర్హులు.కోర్సు ఫీజు కింద ప్రభుత్వం గరిష్ఠంగా రూ.20 లక్షల స్కాలర్?షిప్? ఇస్తుంది. ఒకవేళ ఫీజు అంతకు తక్కువగా ఉంటే ఆ తక్కువ డబ్బులను పూర్తిగా చెల్లిస్తుంది. ఒకవైపు విమాన ఛార్జీ గరిష్ఠంగా రూ.50 వేలను, అంతకు తక్కువ ధరకే టికెట్ ఉంటే ఆ మొత్తాన్ని మాత్రమే సాంక్షన్ చేస్తుంది.ఒక కుటుంబం నుంచి ఒక్కరే విదేశీ విద్య పథకానికి అర్హులవుతారు. డిగ్రీలో కనీసం 60 శాతం మార్కులు సాధించి, విదేశాల్లో పీజీ చేసేందుకు అర్హులై ఉంటేనే ఈ పథకం వర్తిస్తుంది. ఉపకారవేతనాల్లో పది శాతం ఎకౌంట్స్, ఆర్ట్స్, హ్యూమానిటీస్, ఎకనామిక్స్, లా విద్యార్థులకు కేటాయించారు.

# ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి రెండు లక్షలు సహాయం....

- ఆదర్శ గ్రామమైనా మేడేపల్లి మండలంలోని అన్ని గ్రామాలకు ఆదర్శం...
- ఇందిరమ్మ ఇండ్లకు అండగా సామినేని రమేష్ ...
- జిల్లా వ్యాప్తంగా ఆదరణ పొందుతున్న అదర్శగ్రామం మేడేపల్లి....

**టీ మీడియా, జులై 27, ముదిగొండ :** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా శ్రీకారం చుట్టిన ఇందిరమ్మ ఇండ్లకు రాష్ట్ర వ్యాప్తంగా మంచి ఆదరణ పొందుతుంది. నిజమైన లబ్ధిదారులను ఎంపిక చేస్తూ నేడు ఇండ్ల నిర్మాణానికి శంకుస్థాపనలు చేస్తున్నారు. అందులో భాగంగానే ముదగొండ మండల పరిధిలో మేడేపల్లి గ్రామంలోని 24 మంది లబ్ధిదారులను ఎంపిక చేయగా అందరూ ఇండ్ల నిర్మాణానికి శ్రీకారం చుట్టారు. ఇండ్ల నిర్మాణానికి పెట్టుబడికి ఇబ్బందులు ఎదుర్కుంటున్న లబ్ధిదారులకు మాజీ సర్పంచ్, రైతు పొదుపు సహకార సంఘం చైర్మన్ సామినేని రమేష్ మానవతా దృక్పథంతో ప్రతి లబ్ధిదారునికి ఎటువంటి వడ్డీ లేకుండా రెండు లక్షలు రూపాయలను అందిస్తున్నారు. ఇండ్ల నిర్మాణం పూర్తి అయ్యే వరకు తానే స్వయంగా అ వడ్డీని చెల్లిస్తానని మాట ఇచ్చారు. మేడేపల్లి గ్రామంలో ఇండ్ల కేటాయించిన తెలంగాణ రాష్ట్ర డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్కకి, ఇందిరమ్మ కమిటీకి, ఇండ్ల నిర్మాణానికి ఆర్థికంగా సహరించిన మేడేపల్లి సామినేని రమేష్ ప్రతి ఒక్కరు ధన్యవాదాలు తెలిపారు. ఇందిరమ్మ ఇండ్ల మంజూరు పత్రాలను పొంది, నిర్మాణానికి ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నడంతో ఈ నిర్ణయం తీసుకున్నట్లు సామినేని రమేష్ తెలిపారు. మేడేపల్లి గ్రామంలో అందరం కలిసి గ్రామ అభివృద్ధికై పట్టుదలతో కృషి చేయడం వల్లనే రాష్ట్ర ప్రభుత్వం నుండి అనేక బహుమతుల పొంది



నేషనల్ స్థాయిలోనే ఆదర్శ గ్రామంగా నిలిచిందన్నారు. ఇది ఒక్కరిది కాదని గ్రామంలో ఉన్న ప్రతి ఒక్కరి సహకారం, కృషి వల్లనే ఇది సాధ్యమైందన్నారు. ఈ సందర్భంగా ఆదర్శ గ్రామమైన మేడేపల్లిలో ఇందిరమ్మ ఇండ్లు నిర్మాణం అతి త్వరగా పూర్తి చేసి మండలంలోని మరొకసారి మేడేపల్లి గ్రామం పేరు నిలవనుంది.